క్లుప్తంగా

ప్రింటర్ వితరణ


ప్రింటర్‌ను అందజేస్తున్న సర్పంచ్ రామ్మూర్తి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పుత్తేరిలోని ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ రామ్మూర్తి కుమారుడు పార్థసారథి విద్యార్థుల సౌకర్యార్థం ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలలో కంప్యూటర్‌కు ప్రింటర్ లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులను గుర్తించి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ్‌కిరణ్, ఉపాధ్యాయుడు మురళి పాల్గొన్నారు.

ఆల్‌ఇన్ వన్ పుస్తకాల అందజేత

శ్రీకాళహస్తి: పట్టణంలోని ధర్మరాజుల ఆలయం సమీపంలో ఉన్న బాలికల బీసీ సంక్షేమ హాస్టల్‌లో ఆదివారం గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాముగుప్తా, మధుసూదన్‌రావు, గోపాల్ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

శ్రీకాళహస్తి: రక్తదానంతో ప్రాణదానం చేయవచ్చని ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి మునిచందు అన్నారు. గణతంత్ర వేడుకలను సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అభి, హేమంత్, సిద్ధు, అంజూరు భానుతేజ్, నిఖిల్, డానియల్, రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

రేణిగుంట(ఏర్పేడు): ఏర్పేడు మండలం చిందేపల్లిలో విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు, ప్రజలకు ఈ కేంద్రం నుంచి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ సురేంద్రనాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పేరం ధనంజయులునాయుడు, ఈఈ వాసురెడ్డి, బాలాజీ, రవికుమార్, ఏడీఈ సుబ్రహ్మణ్యం, భాస్కర్ నాయుడు, నాగరాజు, ఏఈలు వాసుదేవయ్య, రవికుమార్, మోహన్ , నేతలు పొన్నారావు, పార్థసారధి రెడ్డి పాల్గొన్నారు.

బైక్ ర్యాలీతో నిరసన


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

శ్రీకాళహస్తి: పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా గణతంత్ర దినోత్సవం రోజు ఆదివారం సీపీఎం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధర ప్రకటించాలన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీల చొరబాటుకు అవకాశం ఇచ్చే డిజిటల్ అగ్రిమిషన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య, రాధయ్య, సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా రెపరెపలు

సత్యవేదు: నియోజకవర్గం వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, కార్యాలయాల ఆవరణాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ప్రతి ఒక్కరూ గణతంత్ర స్ఫూర్తిని పాటిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సత్యవేడు కోర్టు ఆవరణలో జడ్జి గోపాల కృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రశేఖర్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. ప్రతిమ, జడ్పీటీసీ వి.విజయలక్ష్మి, ఎంఈఓ కే.రవి, ఎంఈఓ-2 ఉష, ఈఓపీఆర్డీ తరుణాక్షరెడ్డి, పలు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానం వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. న్యాయస్థాన భవనంలో జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు బేబీ రాణి, కృష్ణప్రియ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు లక్ష్మీనారాయణ, కమిషనర్ గిరికుమార్, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ , సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ శ్రీకాంత్ , ఇక పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరయ్యారు.

శ్రీకాళహస్తి రూరల్ (రేణిగుంట): రేణిగుంట మండలంలో తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీఓ విష్ణు చిరంజీవి, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, అర్బన్ పీఎస్‌లో సీఐ శరత్ చంద్ర, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, గాజుల మండ్యం పీఎస్‌లో సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ సుధాకర్, పంచాయతీలో సర్పంచ్ నగేషం జెండాను ఆవిష్కరించారు. ఆర్పీఎఫ్‌లో జెండా వందనంలో ఐపీఎఫ్ సందీప్ కుమార్, ఐపీఎఫ్ సుధాకర్ రావు, ఎస్ఐలు రఘు ప్రసాద్, రాజారావు పాల్గొన్నారు. అలాగే రేణిగుంట వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఇస్మాయిల్ మజీద్‌లో కమిటీ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ నగేషం పంచాయతీ అధికారులు, సచివాలయ సిబ్బంది గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.



శ్రీకాళహస్తి: జెండా వందనంలో జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్‌నాయక్, సత్యవేదు: ర్యాలీలో విద్యార్థులు,

అమరాలో ..

మండలంలోని అమరరాజా విద్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.రమాదేవి పాల్గొన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ దేవప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇండియన్ కల్నరి ఇన్‌స్టిట్యూట్‌లో..

గణతంత్ర వేడుకల సందర్భంగా రేణిగుంట మండలం కరకంబాడి సమీపంలోని ఇండియన్ కల్నరి ఇన్‌స్టిట్యూట్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ తిలోక్, డాక్టర్ లుంథర్, మధు, మోహన్,సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సభ్యులు ఢిల్లీ, విజయ్,చాను, గిరి, హరి, మహేష్, అజయ్, జగదీష్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్, ఎంపీడీఓ, తహసీల్దారు, ఎంఈఓ కార్యాలయం, వసతి గృహాలు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు జాతీయ జెండాను ఎగుర వేశారు.




వరదయ్యపాళెం: తహసీల్దార్ కార్యాలయంలో.., రేణిగుంట: భరతమాత వేషధారణలో జాహ్నవి, సత్యవేదు: జెండా ఎగురవేస్తున్న జడ్జి గోపాల కృష్ణమూర్తి

నాగలాపురం: మండలంలోని మేజర్ పంచాయతీ వద్ద సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అనంతరం మండల అధికారులు సమక్షంలో జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ బాలాజీ నాయక్, ఈఓ రమేష్ చంద్ర, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అలాగే పిచ్చాటూరు జె.బి.ఆర్ విద్యాసంస్థలో ఆ సంస్థ చైర్మెన్ జె.బి.మునిరత్నం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ హేమామాలిని హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూలక్ష్మి, ఏఓ అంకయ్య పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు వద్ద గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. ఆ మేరకు తహసీల్దార్ రాజశేఖర్, ఎంపీడీఓ ప్రసాద్, సీఈఓ సంపత్, ఎంఈఓ సరస్వతి, ప్రధానోపాధ్యాయుడు రమణయ్య, ఎస్ఐ మల్లికార్జున ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రేణిగుంట(ఏర్పేడు): గణతంత్ర వేడుకలు ఏర్పేడు మండలంలో ఘనంగా జరిగాయి. తహసీల్దార్ భార్గవి , ఎంపీడీవో సౌభాగ్యం , ఏర్పేడులో సర్పంచ్ నల్లపాళెం శివయ్య , పోలీస్ స్టేషన్‌లో సీఐ జయచంద్ర జెండా వందనం చేశారు.

నారాయణవనం: గణతంత్ర వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. సీఐ రవీంద్ర, తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ గుణశేఖర్, ఎంఈవో ప్రభాకర్‌రాజు, ఏపీఎం మమతలు తమ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పాఠశాలల విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని చేత పట్టి పుర వీధుల్లో భరత మాతకు జై అంటూ ర్యాలీలు నిర్వహించారు.

శ్రీసిటీలో వేడుకలు

శ్రీసిటీ(సత్యవేదు): శ్రీసిటీలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సిటీ డీఎస్పీ పైడేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ అధికారి మునిమోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది కవాతు నిర్వహించారు. శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో దేశం అభివృద్ధి నినాదాలైన ఆత్మ నిర్భర్ వ్యూహాన్ని సమర్థిస్తూ మేక్ ఇన్ ఇండియా ఆశయాన్ని స్వీకరించి నారీ శక్తి ఉద్యమాన్ని స్వాగతిస్తూ వికసిత్ భారత్ 2047 స్వర్ణాంధ్ర విజన్‌కు అనుగుణంగా శ్రీసిటీ పయనిస్తోందని తెలిపారు.


శ్రీసిటీ సెక్యూరిటీ కవాతును స్వీకరిస్తున్న డీఎస్పీ పైడేశ్వరరావు






సత్యవేదు: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ చంద్రశేఖర్, శ్రీకాళహస్తి: భారతమాత పూజల్లో ఈఓ, సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ శ్రీకాంత్, కల్నరి ఇన్‌స్టిట్యూట్‌లో.., విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న అమర హాస్పిటల్ ఎండీ డాక్టర్. గౌరినేని రమాదేవి






రేణిగుంట: అర్బన్ పీఎస్‌లో వందనం చేస్తున్న సీఐ శరత్ చంద్ర, ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్‌లో.., బుచ్చినాయుడుకండ్రిగ: మార్చ్ పాస్ట్‌లో విద్యార్థినులు, జాతీయ నాయకుల వేషధారణలో.., నాగలాపురం: గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు, నేతలు






జేబీఆర్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన, వరదయ్యపాళెం: జెండా వందనంలో ఎస్ఐ మల్లికార్జున్, ఏర్పేడు జెండా వందనంలో తహసీల్దార్ భార్గవి, పంచాయతీలో సర్పంచ్ శివయ్య, నారాయణవనం: కవాతు చేస్తున్న స్కౌట్ విద్యార్థులు

ఉత్తమ అధికారులకు పురస్కారాలు







చిరంజీవిరెడ్డి, ఏవో సునీల్‌కుమార్‌రెడ్డి, సీఐ జయచంద్ర, ఏపీఓ జ్యోతిశ్రీ, డీఐ ప్రశాంతి, తహసీల్దార్ జయరాములు

శ్రీకాళహస్తి / సత్యవేదు /రేణిగుంట / బీఎన్ కండ్రిగ/ నారాయణవనం : గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని పలువురు అధికారులు కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారిలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్‌రెడ్డి, తంగేళ్లపాళెం పీఏసీఎస్ సీఈఓ చిరంజీవి రెడ్డి ఉన్నారు.బీఎన్ కండ్రిగ నుంచి ఎస్ఐ విశ్వథనాయుడు, నారాయణవనం తహసీల్దార్ జయరాములు, ఎస్ఐ రాజశేఖర్, క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ దామోదరం, ట్రాన్స్‌కో లైన్‌మెన్ ప్రభాకర్ ఉన్నారు. అలాగే రేణిగుంట మండల వ్యవసాయాధికారి సునీల్‌కుమార్‌రెడ్డి, ఉపాధి ఏపీవో జ్యోతిశ్రీ, అర్బన్ ఎస్ఐ అరుణ్‌కుమార్‌రెడ్డి , ఏర్పేడు సీఐ జయచంద్ర, డీటీ రోజారమణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం, శ్రీకాళహస్తి డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి, 1వ పట్టణ సీఐ గోపి అవార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే రేణిగుంట మండలం జీపాళెంకు చెందిన మంగళం ఆర్‌టీసీ డిపోకు చెందిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంబేద్కర్ స్టార్ కృష్ణ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నరసింహులు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.


కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆర్డీఓ భానుప్రకాష్‌రెడ్డి



ఎస్ఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంబేద్కర్ స్టార్ కృష్ణ

పంట మద్దతు ధరకు చట్టం చేయాలి

సత్యవేదు: రైతులు పండించే పంటలకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్దన్ డిమాండ్ చేశారు. ఢిల్లీ ఎస్కేయం ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సత్యవేడులో రైతు సంఘం, సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ.. కేంద్రం ప్రైవేటీకరణకు నిరసన తెలియజేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు చట్టం చేయాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, విద్యుత్ రంగాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని , స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు నాగలాపురం నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకుడు మునిశంకర్, కార్మిక సంఘం నాయకులు తిరుమలరెడ్డి, మునస్వామి, కేవీపీఎస్ నాయకులు కృష్ణయ్య, దినకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీలో వివిధ సంఘాల నేతలు

ఆటో డ్రైవర్‌కు చిరు సత్కారం

శ్రీకాళహస్తి రూరల్ (రేణిగుంట): ఆటోలో ప్రయాణికురాలు మర్చిపోయిన హ్యాండ్ బ్యాగ్‌ను నిజాయతీగా పోలీసులకు అప్పగించిన ఆటోడ్రైవర్‌ను రేణిగుంట పోలీసులు ఘనంగా సత్కరించారు. వివరాల్లోకి వెళితే..తిరుపతి సుందరయ్య నగర్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. ఆదివారం ఉదయం తిరుపతి నుంచి రేణిగుంటకు వస్తుండగా మార్గం మధ్యలో కాటన్ మిల్లు వద్ద కొందరు ప్రయాణికులు ఆటో ఎక్కి రేణిగుంట బస్‌స్టాప్ వద్ద దిగారు. ప్రయాణికులు వెళ్లాక ఆటోలో చూడగా హ్యాండ్ బ్యాగ్ ఉండటంతో ఆటో డ్రైవర్ రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో హ్యాండ్ బ్యాగ్‌ను అప్పగించారు. పోలీసులు హ్యాండ్ బ్యాగ్ యాజమానురాలును గుర్తించి సాయంత్రం ఆమెకి అప్పగించారు. నిజాయతీగా వ్యవహరించిన ఆటో డ్రైవర్‌ను డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ శరత్ చంద్ర, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి సత్కరించి అభినందించారు.


ఆటోడ్రైవర్‌ను సత్కరించిన పోలీసు అధికారులు.. హ్యాండ్ బ్యాగ్ అందిస్తున్న దృశ్యం

ప్రభుత్వ భవనాలపై కక్ష!

- ప్రారంభానికి నోచుకోని కార్యాలయాలు
- వసతుల్లేని అద్దె భవనాలు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం

ప్రజల వద్దకే పరిపాలన తీసుకురావాలనే లక్ష్యంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కార్యాలయ భవనాలు ఆయా పంచాయతీల పరిధిలో నిర్మించింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలు చేపట్టారు. నిర్మాణాలు పూర్తయ్యే సమయానికి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఆ భవనాలు ప్రారంభానికి నోచుకోలేదు. కూటమి అధికారం చేపట్టినప్పటి నుంచి ఆ భవనాలపై దృష్టి సారించలేదు. చాలా గ్రామాల్లో భవనాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయినా ప్రారంభించకపోవడంతో భవనాల పరిసరాల్లో పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి.

–వరదయ్యపాళెం



వరదయ్యపాళెం: కదూరులో ప్రారంభానికి నోచుకోని ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్, ఇందిరానగర్‌లో నిర్మాణం పూర్తయిన సచివాలయం, ఆర్బీకే

గ్రామ సచివాలయం, ఆర్బీకే, విలేజ్ క్లినిక్ ఉద్యోగులు వసతులు సక్రమంగా లేని పాత భవనాలు, శిథిలమైన పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు అన్ని వసతులతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టి ఉద్యోగుల వెతలు తీర్చడంతో పాటు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం

గత ప్రభుత్వం మంజూరు చేసిన మేరకు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు భవన నిర్మాణ పనులు చేశారు. అయితే కొన్ని భవనాలకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. అయితే ఆ పనులను వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు చేపట్టారనే కక్షతో కూటమి ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. దీంతో కొందరు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు భవనాలను ప్రభుత్వానికి స్వాధీనం చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ప్రభుత్వం ఏదైనా బిల్లులు చెల్లించడంలో ఇలాంటి కక్షపూరిత విధానాలను అవలంబించడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభానికి నోచుకోని భవనాలివే..

- వరదయ్యపాళెం మండలంలో ఇందిరానగర్ సచివాలయ భవనం, ఆర్బీకే, కదూరులో రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, బత్తలవల్లంలో విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, చిన్న పాండూరులో రైతు భరోసా కేంద్రం భవనాలు పనులు పూర్తి చేసుకున్నా ప్రారంభానికి నోచుకోలేదు.
- సత్యవేడు మండలంలో పుదుకుప్పం రైతు భరోసా కేంద్రం నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు.
- నాగలాపురం మండలంలో వినోబానగర్ వద్ద విలేజ్ హెల్త్ క్లినిక్, బయటకొడింబేడు వద్ద రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణాలు పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు.
- నారాయణవనం మండలంలో తుంబూరు సచివాలయ భవనం అరణ్యకండ్రిగ వద్ద విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం పూర్తయినా ప్రారంభం కాలేదు.


నాగలాపురం: చెట్టు కింద మెడికల్ క్యాంపు(ఫైల్)


వినోభానగర్‌లో ప్రారంభించని విలేజ్ హెల్త్ క్లినిక్



బత్తలవల్లంలో ప్రారంభంకాని రైతు భరోసా కేంద్రం


అలంకారప్రాయంగా విలేజ్ హెల్త్ క్లినిక్